క్లుప్తంగా

మానవత్వం చాటుకున్న వలంటీర్లు



నగదు అందిస్తున్న వలంటీర్లు

సోమందేపల్లి: మండల కేంద్రానికి చెందిన గ్రామ సచివాలయ వలంటీర్ సుగుణ దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న మండలంలోని అన్ని సచివాలయ వలంటీర్లు తమ వంతుగా రూ.20 వేలు నగదును గురువారం ఆమెకు అందజేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

అమరాపురం: గౌడనకుంట 1, 2, టి.గొల్లహట్టి, తమ్మడేపల్లి 2 మరియు 3, దేవగానపల్లి, అమరాపురం– 2 అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీఓ పద్మావతి, సూపర్‌వైజర్ కమలమ్మ, కో ఆర్డినేటర్ శ్రీదేవి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ పిల్లల హాజరు, వివిధ రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం రుచి చూశారు. లబ్ధిదారులకు సంపూర్ణ పోషణ కిట్లను సక్రమంగా అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మ, జ్యోతి, సుజాత, కావ్య, లక్ష్మీదేవి, శ్వేత, నీలమ్మలు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరు



మడకశిరకు సరఫరా అయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

మడకశిరరూరల్ : మడకశిర నియోజకవర్గానికి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరయ్యాయి. ఇటీవల జిల్లా పర్యటనలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యను పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప నాయకులతో కలిసి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వివరించారు. దీంతో మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని వ్యవసాయరంగానికి ప్రస్తుతం 28 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేశారు. మరికొన్ని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయనున్నట్లు రైతులు తెలిపారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కోసం డీడీ చెల్లించామని, మంత్రి చొరవతో సకాలంలో తమకు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేసినందుకు మంత్రితోపాటు మడకశిర వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్పకు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అనంత పద్మనాభస్వామి ఆలయ కమిటీ ప్రమాణం

హిందూపురం: పట్టణంలోని నానెప్ప నగర్‌లో వెలసిన అనంత పద్మనాభ స్వామి ఆలయ నూతన పాలక మండలి కమిటీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం గురువారం ఘనంగా జరిగింది. దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నరసింహ రాజు ఆధ్వర్యంలో చైర్మన్‌గా సి.కె.నాగేశ్వరరావు, సభ్యులుగా ఎస్.నాగేంద్ర కుమార్, ఎస్.ఎన్. శ్రీనివాసమూర్తి, ఏ.ఎన్. శోభారాణి, పి.లక్ష్మి సరస్వతీ, వి. సరస్వతీ ప్రమాణం చేశారు.

ఉద్యాన పంటల సాగు లాభదాయకం

మడకశిరరూరల్: ఉద్యాన పంటల సాగు రైతులకు లాభాదాయకంగా ఉంటుందని ప్రిన్సిపాల్ డాక్టర్ రమణ తెలిపారు. ప్రభుత్వ ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో గురువారం జీవీ పాళ్యం గ్రామంలో ఉద్యాన రైతులపాలాల్లో వైస్ చాన్స్‌లర్ టు విలేజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యాపకురాలు మౌనిక, పీడీ రాజేష్, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



వివేకానంద మిలీనియం పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రభావతి

హిందూపురం టౌన్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఏపీ అకడమిక్ మానిటరింగ్ అధికారి ప్రభావతి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని దీప్తి, వేళంగణి మాత, వివేకానంద మిలీనియం, ఈశ్వర్, పాంచజన్య పాఠశాలలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు పర్యావరణ విద్యపై అవగాహన కల్పించారు. ఎంఈఓలు గంగప్ప, ప్రసన్న లక్ష్మీ, ఎన్జీసీ కోఆర్డినేటర్ రామలింగయ్య, సభ్యులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

మడకశిర: స్థానిక మారుతినగర్‌లోని వైఎస్సార్ సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప స్వగృహంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు మేము సిద్ధం– మా బూత్ సిద్ధం కార్యక్రమంపై సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, జెడ్పీటీసీ సరోజమ్మ తెలిపారు. సమావేశానికి పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప, పార్టీ పరిశీలకులు పోకల అశోక్ కుమార్, ప్రసాద్‌రెడ్డి హాజరవుతారన్నారు.

అక్కచెల్లెమ్మలకు పక్కా ఆస్తి

- నియోజకవర్గంలో 2,136 మందికి ఇళ్ల పట్టాలు
- 1,770 మందికి ఇంటి రిజిస్ట్రేషన్ పూర్తి
- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

మడకశిరరూరల్: గతంలో ఏ ప్రభుత్వం పేదల ఇంటి స్థలాలకు హక్కు కల్పించలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలందరికీ ఇళ్లు పథకంలో నిరుపేద కుటుంబాలకు ఉచితంగా ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడమే కాకుండా ఇంటి స్థలంపై సంపూర్ణ హక్కు కల్పిస్తుండంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మడకశిర మున్సిపాలిటీ, రూరల్ పరిధిలో గ్రామ,వార్డు సచివాలయాలు, తహసీల్దార్ కార్యాలయంలో మహిళల పేరు మీద ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. మడకశిర, అగళి, రొళ్ల, అమరాపురం, గుడిబండ మండలాల్లో ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్‌ను ఇప్పటికే అధికారులు 90 శాతానికి పైగా పూర్తి చేశారు. మడకశిర నియోజకవర్గంలో 2,136 మందికి ఇంటి పట్టాలు మంజూరు కాగా 1,770 ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేసి లబ్ధిదారులకు పత్రాలు అందించారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న 366 మంది ఇంటి పట్టాల లబ్ధిదారులకు మరోసారి సమాచారం అందించి రిజిస్ట్రేషన్ పూర్తి చేయడానికి అధికారులు చర్యలు చేపట్టారు.



హరేసముద్రం సచివాలయంలో ఇంటి స్థలాలను రిజిస్ట్రేషన్ చేస్తున్న దృశ్యం(ఫైల్‌ఫొటో)

మహిళల సంతోషం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ ఇళ్ల పట్టాలను మంజూరు చేసి వాటికి రిజిస్ట్రేషన్ చేయించి సంపూర్ణ హక్కు కల్పిస్తుండటంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పేదల కష్టాలను గుర్తి అర్హత ఉన్న పైసా ఖర్చు లేకుండా పట్టాలు మంజూరు చేసి రిజిస్ట్రేషన్ చేసి హక్కు కల్పించడం పట్ల ఎంతో గొప్ప విషయమని చెబుతున్నారు.

ఏ ప్రభుత్వమూ చేయని సాయమిది



ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వం చేయని సాయం జగనన్న ప్రభుత్వం చేసి చూపించి మా కుటుంబంలో వెలుగులు నింపింది. ఇంటి స్థలంపై సంపూర్ణ హక్కు కల్పించి ఇంటి యజమానిగా చేశారు. మాకు గ్రామంలో ఇచ్చిన స్థలానికి పైసా ఖర్చు లేకుండా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి పత్రాలు అందించారు. మాలాంటి పేదలంతా జగనన్నకు మద్దతుగా నిలిచి మళ్లీ సీఎంగా చేసుకుంటాం.

–రంగమ్మ ,ఆర్ ఆనంతపురం, మడకశిర మండలం

రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వటం మెదటి సారి



ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ గతంలో ఎన్నడూ వినలేదు. నవరత్నాల్లో భాగంగా పైసా ఖర్చు లేకుండా మాకు ఇచ్చిన ఇంటి స్థలం పట్టాను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చింది. మా సొంత స్థలం అన్న భరోసా కల్పించారు. సీఎం వైఎస్ జగన్‌కు రుణపడి ఉంటాం. పేదలకు కొండంత అండగా ఉంటున్న జగనన్నను మరోసారి సీఎంగా చేసుకుంటాం.

–పద్మ,ఆర్ ఆనంతపురం మడకశిర మండలం

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



షేక్‌నూర్‌కు చెక్కు అందిస్తున్న సమన్వయకర్త టీఎన్. దీపిక

హిందూపురం: సీఎంఆర్‌ఎఫ్(ముఖ్యమంత్రి సహాయ నిధి) పేదలకు వరంలాంటిదని వైఎస్సార్ సీపీ హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టిఎన్.దీపిక అన్నారు. గురువారం ఆమె సీఎంఆర్ ఎఫ్ ద్వారా ముదిరెడ్డిపల్లికి చెందిన శ్రీనాథ్ రూ.32 వేలు, 37వ వార్డుకు చెందిన లతకు రూ.18 వేలు, 1వ వార్డుకు చెందిన వెంకటరమణప్ప రూ. 26 వేలు, 30వ వార్డు వాసి షేక్ నూర్‌కు రూ.32 వేలు, 7వ వార్డు వాసి మసిహాభానుకు రూ.3 లక్షలు, ఇందిరానగర్ వాసి ఆరుమణికి రూ.1.80 లక్షలు, 4వ వార్డు వాసి సత్యానారాయణశెట్టికి రూ.60 వేలు, 30వ వార్డు సల్మాకు రూ.1లక్ష, మణేసముద్రం మంజుళకు రూ.లక్ష చొప్పున చెక్కు అందజేశారు. పేదల ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకున్న జగనన్న సీఎం ఆర్‌ఎఫ్ ద్వారా ఉదారంగా ఆదుకుంటున్నారని దీపిక తెలియజేశారు. కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వాహనాల వేలం

అగళి: స్థానిక పోలీస్ స్టేషన్‌లో మద్యం కేసుల్లో పట్టుబడిన 3 ద్విచక్ర వాహనాలను గురువారం వేలం వేశారు. వేలం ద్వారా రూ.54,500 ఆదాయం వచ్చినట్లు ఎస్‌ఐ వీరేష్ తెలిపారు.

ప్రజలకు అందుబాటులో స్వచ్ఛమైన నీరు



తాగునీటి క్యాన్ అందిస్తున్న సమన్వయకర్త టిఎన్.దీపిక. చైర్‌పర్సన్ ఇంద్రజ

హిందూపురం: ప్రజల స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి వైఎస్ఆర్ సుజల వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామని వైఎస్సార్‌సీపీ హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టిఎన్.దీపిక అన్నారు. పట్టణంలోని కొట్నూరు ఇందిరమ్మ కాలనీ వద్ద కౌన్సిలర్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఏర్పాటు ప్లాంట్‌ను వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే పలువార్డుల్లో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని మరిన్ని చోట్లకోసం ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు జయప్ప, గిరి నాయకులు నరసింహమూర్తి, సోము, రామకృష్ణ, వేమయ్య, అమీర్, బాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం: లక్ష్మిపురంలో షెల్టర్ ఫర్ అర్బన్ హోంలెస్ ఐక్యత ఆశ్రమంలో మెప్మా ద్వారా అందించిన కూల్, హాట్ వాటర్ ప్యూరీఫైడ్ మిషన్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ ప్రారంభించారు. ఆయుష్ డాక్టర్ అనూరాధ ఆధ్వర్యంలో వృద్ధులు, అనాథలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ మల్లికార్జున, టీసీఆర్ఓ క్రిష్టప్ప, సీఎంఎం హరినాథ్‌రెడ్డి, గంగిరెడ్డి, రవి పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి



చరణ్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు

పెనుకొండ రూరల్: జగనన్న నేతృత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందని, మరోసారి ఆయనకు పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నేత చరణ్‌రెడ్డి కోరారు.గురువారం మునిమడుగు, గుట్టూరు, అమ్మవారిపల్లి, వెంకటగిరిపాళ్యం, చంద్రగిరి, దుద్దేబండ, కురుబవాండ్లపల్లి, రాంపురం,శెశెట్టిపల్లి, అడదాకులపల్లి, నాగలూరు, మావటూరులో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి 58 నెలల్లో ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, జెడ్పీటీసీ శ్రీరాములు, సింగిల్ విండో అధ్యక్షుడు ప్రకాశ్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులు, సర్పంచులు అశ్వర్థనారాయణ, నాగరత్నమ్మ, గౌతమి, నాగమూర్తి లక్ష్మీ, అలివేలమ్మ, సునందమ్మ, నాగరాజు, శ్యామలబాయి, ఎంపీటీసీ లు నిర్మల, రత్నమ్మ, శివయ్య, వైస్ ఎంపీపీ చంద్రకళ, రామాంజనేయులు, మండల కన్వీనర్ నాగలూరు బాబు, సచివాలయాల కన్వీనర్ శ్యామ్‌నాయక్, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, డీలర్ సత్యనారాయణ, వేములేటి ప్రసాద్‌రెడ్డి, రాము, బైపురెడ్డి, దివాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సోమందేపల్లి: మండల కేంద్రానికి చెందిన యువకులు బంగారం షాపు యజమాని షాషా, భాస్కర్, సుబ్బు, వెంకటరామ, బండారు చిట్టి, మంజు, నూరు, కుమార్, నరేష్, జబి గురువారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నేత చరణ్‌రెడ్డిని కలిశారు. జెడ్పీటీసీ అశోక్ పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసేందుకు సిద్ధం



రొద్దంలో సిద్ధం సామగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం

రొద్దం: జగనన్నను మరోసారి సీఎంను చేయడానికి తాము సిద్ధమని బూత్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని రుద్రపాద ఆశ్రమం వద్ద బూత్ కమిటీల సభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడానికి మనందరం సిద్ధం కావాలని నాయకులు వివరించారు. అనంతరం వారికి సిద్ధం సామగ్రి పంపిణీ చేశారు. ఎంపీపీ చంద్రశేఖర్, మండల కన్వీనర్ బి.తిమ్మయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ చిలకల రవి పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

రొళ్ల: రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని జేసీఎస్ నియోజకవర్గ బూత్ ఇన్‌చార్జ్ నాగేంద్ర, పార్టీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎం.రాయాపురం సచివాలయ ఆవరణలో 'మేము సిద్ధం– మా బూత్ సిద్ధం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ గత 58 నెలల్లో ప్రభుత్వం అందించిన సంక్షేమ లబ్ధిని ప్రజలకు వివరించారు. సీఎం వైఎస్ జగన్ ఎన్నికల హామీలను 99 శాతం నెరవేర్చారని గుర్తు చేశారు. జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర, సర్పంచ్ నరసింహప్ప, వైస్ సర్పంచ్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు జగనన్న కృషి



అమరాపురంలో మెగా చెక్కు అందిస్తున్న సమన్వయకర్త ఈరలక్కప్ప



గుడిబండ సమావేశానికి హాజరైన మహిళలు

అమరాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్నారని, ఇందుకోసం అన్నిరంగాల్లో వారికి పెద్దపీట వేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప పేర్కొన్నారు. గురువారం అమరాపురం వైకేపీ కార్యాలయ ఆవరణలో ఏపీఎం తిప్పన్న ఆధ్వర్యంలో వైఎస్సార్ చేయూత వారోత్సవాలు నిర్వహించారు. ముందుగా సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి నాయకులు, మహిళలు క్షీరాభిషేకం చేశారు. మహిళలకు రూ.8.82 కోట్ల మెగా చెక్కు అందజేశారు. ఈసందర్భంగా సమన్వయకర్త మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే మహిళలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మహిళలకు రాజకీయంగా అవకాశం కల్పించారని గుర్తు చేశారు. వలంటీర్లలో కూడా 50 శాతం మహిళలకు ఇచ్చారని తెలిపారు.

రుణమాఫీ పేరుతో బాబు మోసం

టీడీపీ అధినేత చంద్రబాబు రుణమాఫీ పేరుతో మహిళలను మోసం చేశారని గుర్తు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పసుపు కుంకుమ పేరిట అరకొరగా నిధులిచ్చి అప్పుల పాలు చేశారని ధ్వజమెత్తారు. మళ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో బాబు, ఆయన దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్, బీజేపీలు మీ ముందుకు వస్తాయని, వారి మాటాలు నమ్మకుండా జగనన్నను ఆశీర్వదించాలని వారు కోరారు. డీఆర్‌డీఏ పీడీ.నరసయ్య మాట్లాడుతూ వైఎస్సార్ చేయూత ద్వారా మహిళలు తమ పిల్లలను బాగా చదివించుకోవాలన్నారు. రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ అధ్యక్షుడు డాక్టర్ నళిని, డైరెక్టర్ వీరక్యాతరాయప్ప, గగన, ఎంపీపీ ఈరన్న, వైస్.ఎంపీపీలు కృష్ణమూర్తి, జడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి వాగేష్, రవిశేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి శివకుమార్, రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, ఏసీ. నాగరాజు, ఏపీఎం,తిప్పన్న, ఎంపీడీఓ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మహిళల సమగ్రాభివృద్ధే అజెండాగా పని చేస్తోందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప తెలిపారు. మండల కేంద్రంలోని వైకేపీ కార్యాలయ ఆవరణలో గురువారం ఏరియా కో ఆర్డినేటర్ నాగరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ చేయూత కింద 4,243 మందికి రూ.7.95 కోట్లు మెగా చెక్కు అందించారు. ముందుగా సీఎం జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్ అధికారంలో ఉంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, చంద్రబాబు మాయమాటలకు మోసపోవద్దన్నారు. డీఆర్‌డీఏ పీడీ నర్సయ్య, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి నర్సేగౌడ్, వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ యంజారేగౌడ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు జీవీ శివకుమార్, వైఎన్ రవిశంకర్‌రెడ్డి, రంగేగౌడ్, రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షుడు కాంతరాజు, జెడ్పీటీసీ భూతరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట ప్రకారమే 'వైఎస్సార్ చేయూత'



సోమందేపల్లిలో మెగా చెక్కు అందిస్తున్న దృశ్యం



పరిగిలో వైఎస్సార్ చేయూత మెగా చెక్కు అందిస్తున్న దృశ్యం

సోమందేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మహిళలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ చేయూత ద్వారా ఆర్థికసాయం అందిస్తున్నారని ఎంపీపీ గంగమ్మ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని చౌడేశ్వరి కల్యాణ మంటపంలో వైఎస్సార్ చేయూత 4వ విడత సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై చంద్రబాబు, మిత్ర పక్షాలు నిరంతరం విషం చిమ్ముతున్నాయన్నారు. జగనన్న చేస్తున్న మేలును గుర్తుంచుకొని వచ్చే ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కోరారు. మండల వ్యాప్తంగా 3065 మంది మహిళలకు రూ.1.75 కోట్ల మెగా చెక్కును అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, సర్పంచ్ గంగాదేవి, ఏపీఎం రామాంజినేయులు, సింగిల్ విండో చైర్మన్లు కొల్లప్ప, ఆదినారాయణ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు రఫీక్, ఎస్సీ సెల్ నాయకులు గజేంద్ర, ఈశ్వర్, సర్పంచ్ జీలాన్ ఖాన్, ఎంపీటీసీ సభ్యులు ఈశ్వరయ్య, నాగప్ప, మండల సచివాలయ కన్వీనర్ ఇమామ్‌వలి, మహిళ విభాగం అధ్యక్షురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పరిగి: మహిళలకు అన్నిరంగాల్లో పెద్దపీట వేస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతిగా మారారని వక్తలు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బీరప్ప ఆలయ కల్యాణ మండపంలో గురువారం మహిళలకు వైఎస్సార్ చేయూత మెగా చెక్కు అందజేశారు. ఎంపీపీ సవిత, స్థానిక సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీలు లక్ష్మీ, లింగమ్మ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డీవీ రమణ, కాణిపాకం ఆలయ ట్రస్టు మాజీ డైరెక్టర్ మారుతిస్వామి, సింగల్ విండో అధ్యక్షుడు మారుతీరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సలీం, ఎంపీడీఓ సుహాసినమ్మ, ఐకేపీ ఏపీఎం దేవానంద్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

లేపాక్షి: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే మంచి విజయాలు సాధించవచ్చని ఎంఈఓలు నాగరాజు, కుళ్లాయప్ప పేర్కొన్నారు. గురువారం పులమతి జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన పాఠశాల వార్షికోత్సవానికి వారు హాజరై మాట్లాడారు. టెన్త్ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా జరిగిన ఎగ్జిబిషన్‌లో విజేతలను ఎంపిక చేసి బహుమతులు పంపిణీ చేశారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

అమరాపురం: హలుకూరు సమీపంలోని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం టెన్త్ విద్యార్థినులకు దాత శ్రీనివాసులు పరీక్ష సామగ్రి అందజేశారు. ప్రిన్సిపాల్ పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రొద్దం: తురకలాపట్నం జెడ్పీ ఉన్నత పాఠశాల టెన్త్ విద్యార్థులకు గురువారం వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. పాఠశాల హెచ్‌ఎం శివరాం, శివశర్మ, అశ్వత్థనారాయణ, బాలాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రొళ్ల: ఆవినకుంట వద్దనున్న కేజీబీవీలో 2024–25 విద్యాసంవత్సరానికి గాను ఆరో తరగతి, ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ఎస్‌ఓ మున్వార్‌జాన్ గురువారం తెలిపారు. ఆరో తరగతి, ఇంటర్ ఫస్టియర్‌లో 40 సీట్ల చొప్పున ఖాళీగా ఉన్నాయని, వచ్చే నెల 11లోపు దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అనాథ పిల్లలతో పాటు బడిబయట ఉన్న పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దారిద్రరేఖకు దిగువ ఉన్న బాలికలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

లేపాక్షిలో పోలీసుల కవాతు

లేపాక్షి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో డీఎస్పీ కంజాక్షన్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం లేపాక్షి, కంచిసముద్రంలో పోలీసులు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ ఈరన్న, ఎస్‌ఐ గోపి, పోలీసులు పాల్గొన్నారు.

గోరంట్ల: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గురువారం రాత్రి మండల కేంద్రంలో పోలీసులు కవాతు నిర్వహించారు. పెనుకొండ డీఎస్పీ బాజీ జాన్‌సైదా, సీఐ సుబ్బరాయుడు, పోలీసులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలో చోరీ

అమరాపురం: స్థానిక శిరా రోడ్డులోని ఇందిరమ్మ కాలనీలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. బాధితుల వివరాల మేరకు.. కాలనీలో ఉంటున్న దత్త మంగళవారం కర్ణాటక రాష్ట్రం చెళ్లికెరలో చెళ్లికేరమ్మ జాతరకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాడు. బుధవారం జాతర ముగించుకుని గురువారం ఉదయం ఇంటికి వచ్చారు. ఇంటి తాళం పగులగొట్టి ఉండటంతో లోపలకు వెళ్లి చూడగా బీరువా పగిలిపోయి అందులో వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాలో ఉన్న చెవి కమ్మలు, గుండ్లు, 9 తులాల వెండి వస్తువులు, నగదు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ జనార్ధననాయుడు, ఏఎస్‌ఐ రామాంజనేయులు ఘటనాస్థలిని పరిశీలించారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

తాడిమర్రి: పోషక విలువలు ఉన్న ఆహారంతోనే చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ సరస్వతి సూచించారు. నిడిగల్లు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్ వైజర్ ఎం.లలితమ్మ అధ్వర్యంలో గురువారం నిర్వహించిన పోషణ పక్వాడా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. చిన్నారులకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఇతర ఆహారం తినిపించ కూడదన్నారు. ఆరు నెలల నుంచి ఆరేళ్ల వయసు పిల్లల వరకు అంగన్‌వాడీ కేంద్రం అందించే గుండ్లు, బాలామృతం తప్పని సరిగా తినిపించాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్త చిన్నారులను తూకాలు వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

సిద్దేశ్వరస్వామి హుండీ కానుకల లెక్కింపు

అమరాపురం: సిద్దేశ్వరస్వామి ఆలయంలో గురువారం హుండీ కానుకలను ఆలయ చైర్మన్ మంజునాథ అర్చకులు, గ్రామ పెద్దల సమక్షంలో లెక్కించారు. రూ.2.35 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఈఓ నరసింహమూర్తి తెలిపారు.

వైభవంగా సిద్దేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవం

పావగడ: హరిహరపురలో సిద్దేశ్వరస్వామి బ్రహ్మ రథోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఎండోమెంట్ అధికారి ఆర్‌ఐ రామలింగప్ప, ఆలయ ధర్మకర్త పాత లింగప్ప రథాన్ని లాగి ఉత్సవాన్ని ప్రారంభించారు.

గుండెపోటుతో ఎండోమెంట్ అధికారి మృతి

పావగడ: తాలూకా లోని కోటగుడ్డ గ్రామానికి చెందిన ఎండోమెంట్ అధికారి శ్రీనివాస్(49) గుండెపోటుతో గురువారం తిరుపతిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. మృతుడు తిరుమలలోని కర్ణాటక భవన్‌లో ఎండోమెంట్ అధికారిగా విధులు నిర్వహించేవాడు. బుధవారం రాత్రి గ్యాస్టిక్ సమస్యతో బాధ పడు తుండగా తోటి సిబ్బంది వెంటనే అతడిని తిరుపతిలోని ఓ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడే మృతిచెందాడు.